సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

మంగళవారం, ఆగస్టు 13, 2024

డిజిటల్



తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : అమెరికా పర్యటన ముగించుకుని దక్షిణ కొరియాకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం సోమవారం అక్కడి సియోల్ లో పర్యటించింది. ఈ సందర్భంగా కొరియా జౌళి పరిశ్రమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం రేవంత్ వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మెగా టెక్స్‌టైల్ పార్కులో దక్షిణ కొరియా సంస్థలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా పెట్టుబడులు పెట్టిన సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇందులో కొరియాకు చెందిన సుమారు 25 భారీ జౌళి పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనగా.. సీఎం వినతిని తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని సమాఖ్య హామీ ఇచ్చింది. అంతకు ముందు ఎల్ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ అధినేతతో భేటీ అయిన సీఎం బృందం రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీ ఉత్పత్తి పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇందులో త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది.

## వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో

# పెట్టుబడులు పెట్టండి

### కొరియా జౌళి పరిశ్రమ సమాఖ్యకు సీఎం రేవంత్ వినతి

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED


సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి

'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'

ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్ : 99854 44342



## నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

### సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : నిర్ణీత గడువులోగా ఫిర్యాదు ద్వారా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 131 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, సూపరింటెండెంట్లు, వివిధ మండలాల రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## కులగణన చేసిన తర్వాతే ఎన్నికల్లో రిజర్వేషన్లు కేటాయించాలి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగనణ చేసిన తర్వాతే రిజర్వేషన్లు కేటాయించాలని లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్ అన్నారు. సోమవారం ఈ మేరకు ప్రజాసంఘాల నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, బహుజన సేన జిల్లా అధ్యక్షులు శ్రీధర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## టాక్స్ చెల్లింపులపై అవగాహన

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రవాణా శాఖకు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించాలని కోరుతూ సాంస్కృతిక సారథి కళాకారులు సోమవారం పట్టణంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న టాక్సీ చెల్లింపులు 50 శాతం పెనాల్టీతో స్వచ్ఛందంగా చెల్లించాలని వాహనదారులకు కళ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీం లీడర్ శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాములు రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ళ పరిశ్రమలు, పంతడుపుల గణేష్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జిల్లాలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ శాఖల ద్వారా స్టాళ్ల ప్రదర్శన చేపట్టాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలని అన్నారు. దేశ భక్తి గేయాలతో కూడిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాల క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు.

**సమన్వయంతో పనులు పూర్తి చేయాలి**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ వీలుగా జూనియర్ కళాశాల మైదానాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని కలెక్టర్ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.

**ప్రశంసా పత్రాలు అందజేత..**

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు ఆగస్టు 14 లోపు పంపాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్య అతిథి సందేశం అందించేందుకు వీలుగా స్పీచ్ కాపీ రూపకల్పనకు ప్రతి శాఖ క్లుప్తంగా నివేదికలను డి.పి.ఆర్.ఓ కు అందజేయాలని అన్నారు.

**పకడ్బందీగా ఏర్పాట్లు..**

స్వాతంత్ర్య వేడుకల వేదిక , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో నేత కార్మికులు , ప్రాముఖ్యమైన వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారి కార్యాలయంలో వేడుకల నిర్వహించి, జిల్లాలో జరిగే వేడుకలకు హజరు కావాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**అన్ని ఏర్పాట్లు చేయాలి..**

పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల అవసరమైన మేర తాగునీటి క్యాన్లు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, గంజాయి నివారణలో భాగస్వాములు కావాలి

## విద్యార్థులకు అదనపు ఎస్పీ చంద్రయ్య పిలుపు





**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)** : డ్రగ్స్ గంజాయి నివారణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్పి చంద్రయ్య అన్నారు.జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలలో నాశ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమనికి అదనపు ఎస్పీ చంద్రయ్య హాజరై విద్యార్థులకు మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై దిశ నిర్దేశం చేయడం జరిగింది. డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం అని, యవత ,విద్యార్థులు మత్తు పదార్థాలకు,గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉందని, కావున డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాలను సాదంచాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి సంబంధించిన సమాచారం డయల్ -100, టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ 87126 56392 ,లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వీడియోల ద్వారా అవగాహన కల్పించిన అనంతరం వారితో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్, ఎస్.ఐ అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



# కువైట్‌కు ఇంటిపని వీసా ..
# సౌదీలో ఒంటెల కాపరి పని

- అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా
- కువైట్ నుంచి సౌదీకి అక్రమంగా సరిహద్దు దాటింపు
- రక్షించాలని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ కు వినతిపత్రం



To
The Protector of Emigrants
(POE), Hyderabad, Telangana
Ministry of External Affairs

Date: 12.08.2024

**Subject: Rescue and Repatriation of Mr. Rathod Namdev who stranded at the border of Kuwait and Saudi Arabia desert.**

I, Mrs. Rathod Laxmi, W/o. Mr. Rathod Namdev, Resident of H.No. 2-24, Village: Ruvvi, Mandal: Mudhole, District: Nirmal, Telangana State beg to state as follows.

We belongs to Lambada, Scheduled Tribe (ST) Community. We are very poor and having a daughter and son. My husband Mr. Rathod Namdev, S/o. Mr. Rathod Hari went to Kuwait as a Domestic Helper on a House Keeping visa in the month of October 2023.

The employer has not given the Domestic Helper (House Keeping) duty as promised in the contract. The employer illegally deputed Mr. Rathod Namdev as a camel herder in the desert at Saudi Arabia which is a cross border offence. Mr. Rathod Namdev recently sent a video from the desert and pleaded for help. Please find his details below.

Indian Passport No. P-3799588
Kuwait Civil ID No. 2730 1018 6631
Kuwait Employer Mr. Al Hajri
Mobile: +965 6626 1366 and +965 9911 9894
Mr. Rathod Namdev, victim is using Saudi Mobile: +96655 7660588

Our neighbor district person Mr. Mohan who is also living in Kuwait helped us to get this visa through a Delhi based licensed recruiting agency **Sana Facilitation Centre** (ID No. RA-5470295). Mr. Mohan, Kuwait Mobile No. +965 9938 1646

The recruiter provided a domestic helper visa for Kuwait. But was deputed illegally as camel herder in Saudi Arabia. This a cross border manpower smuggling and an International human trafficking. Kindly take a serious action on the recruiter and the employer. I request you to rescue and repatriate Mr. Rathod Namdev from the Saudi Arabia desert to India.

Thanking you Yours Sincerely

**(Mrs. Rathod Laxmi)**
W/o. Mr. Rathod Namdev, H.No. 2-24, Village: Ruvvi, Mandal: Mudhole, District: Nirmal, Telangana State. Pin: 504 101 Mobile: +91 84668 67782 wApp: +91 96405 56125

**Copy to:** Mr. Anil Eravatry, Chairman, Telangana Mineral Development Corporation & Former MLA, Balkonda. Mobile: +91 90002 03366 and +91 98494 22622

MINISTRY OF EXTERNAL AFFAIRS




**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** అరేబియన్ ఎడారిలో సరైన వసతి, ఆహారం లేదని, ఆరోగ్యం క్షీణిస్తోందని తనను రక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి రాథోడ్ నాందేవ్ అనే ఒంటెల కాపరి పంపిన వీడియో సంచలనం రేపింది. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడిని కువైట్ కు ఇంటిపని (డొమెస్టిక్ హెల్పర్) వీసాపై తీసికెళ్ళి అక్రమంగా దేశ సరిహద్దులు దాటించి సౌదీ అరేబియా ఎడారిలో బలవంతంగా ఒంటెల కాపరిగా పనిచేయిస్తున్న విషయం ఈ వీడియోతో వెలుగులోకి వచ్చింది. కువైట్ లో ఉన్న తెలిసిన వ్యక్తి సహకారంతో ఢిల్లీ లోని 'సనా ఫెసిలిటేషన్ సెంటర్' అనే లైసెన్స్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా రాథోడ్ నాందేవ్ అక్టోబర్ 2023 లో ఇంటిపని వీసాపై కువైట్ కు వెళ్ళాడు. కువైట్, సౌదీ అరేబియా సరిహద్దు లోని ఎడారిలో చిక్కుకుపోయిన తన భర్తను రక్షించి ఇండియాకు తీసుకురావాలని రాథోడ్ నాందేవ్ భార్య లక్ష్మి హైదరాబాద్ లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ (పిఓఇ) అమిత్ కుమార్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఆమె వెంట పిఓఇ ని కలిసి సమస్యను వివరించారు.



# నిబంధనల ప్రకారం విద్యుత్ మీటర్ల రీడింగ్ తీయాలి

**పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్**

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ బోర్డు నిబంధనల ప్రకారం విద్యుత్ మీటర్ల రీడింగ్ సక్రమంగా తీయాలని అధికారులను కోరినట్లు సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 28 రోజులు విద్యుత్ వాడుకున్న31వ రోజున రీడింగ్ తీయడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఓకే మీటర్ పై రెండు లక్షల బిల్లు విషయంలో ఫిర్యాదు చేయగా సెస్ అధికారుల వాదన బోర్డు తోసిపుచ్చినట్లు తెలిపారు. పలు అంశాల విషయంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అధికారులను కలిసిన వారిలో జోగినిపల్లి సంపత్ రావు, కుసుమ గణేష్ తదితరులు ఉన్నారు.

# బౌద్ధ స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా మారుద్దాం

- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి
- డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి పరిశీలన

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** క్రీ.శ.ఒకటో శతాబ్ద కాలానికి చెందిన నేలకొండపల్లి వద్ద గల బౌద్ధ క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తో కలిసి బౌద్ధ స్తూపం చుట్టూ తిరిగి.. అక్కడి పరిసరాల్లో కలియతిరిగి పరిశీలించారు. ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్, అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకులను, బౌద్ధ భిక్షువులను ఆకట్టుకునేలా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, అందుకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సి ఉందని అన్నారు. ఇక్కడి స్తూపం దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దది కావడం విశేషమని, శతాబ్దాల చరిత్ర కలిగిన దీని ఆనవాళ్లు పదిలంగా ఉండేలా పనులకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ క్షేత్రం వెంట ఉన్న చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి సందర్శకులు, పర్యాటకులను ఆకట్టుకోవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు, ఎంపీ స్వయంగా ఈ ప్రాంతానికి వచ్చి పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తామని అభయం ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



**భక్త రామదాసు గృహ సందర్శన**

తెలుగు వాగ్గేయకార ఆద్యులు, భద్రాచల శ్రీ సీతారామ దేవస్థానం నిర్మించిన భక్త రామదాసు(కంచర్ల గోపన్న) నాలుగు శతాబ్దాల కిందట జీవించిన నేలకొండపల్లిలోని ఆయన స్వగృహాన్ని, పక్కనే నిర్మాణంలో ఉన్న నూతన ధ్యాన మందిరాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సందర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు లతో కలిసి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. భక్త రామదాసు వినియోగించిన బావిని స్వయంగా పరిశీలించారు. అప్పటి విశేషాలను అర్చకులు, స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్ రావు, వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు .బొడ్డు బొందయ్య,, నాగేశ్వరరావు, చిత్తూరి అచ్చయ్య, మామిడి వెంకన్న, వేగినేటి లక్ష్మీ నరసయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, షేక్ మదర్ సాహెబ్, అంజిని, బోయిన వేణు, సీత, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాఠశాలకు బీరువా అందజేత

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పెద్దూరు ప్రభుత్వ పాఠశాలకు బీరువాను విరాళంగా అందజేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణానికి చెందిన గుజ్జే తార పురుషోత్తం దంపతులు మనవడు చైత్విక్ జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధి లోని పెద్దూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉపయోగం బీరువాను విరాళంగా అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థుల ఉపయోగం బీరువా విరాళంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయులు గుండెలు రవీందర్, తోట శ్రీనివాస్, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, ఉత్తం విజయ్ కుమార్, నాగుల వీణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## స్మితా సబర్వాల్‌పై హై కోర్టులో పిల్

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ఐఏఎస్‌లో వికలాంగుల కోటాపై తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్'లో చేసిన వ్యాఖ్యల మంటలు చల్లారడం లేదు. తాజాగా ఆ వ్యవహారం రాష్ట్ర హై కోర్టు కు చేరింది. దివ్యాంగుల పై ఐఏఎస్ స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యాలపై చర్యలు తీసుకోవాలంటూ సామాజిక వేత్త వసుంధర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. యూపీఎస్సీ చైర్మన్ కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ లో పేర్కొన్నారు. పిటిషన్ పై విచారించిన హైకోర్టు పిటిషనర్ కు ఉన్న అర్హతను ప్రశ్నించింది. పిటిషనర్ ఒక వికలాంగులారని అడ్వకేట్ తెలిపింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

## సుప్రీంలో సీఎం కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్

**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సోమవారం సుప్రీం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తన అరెస్టును సవాల్ చేస్తూ పిటిషన్ ను దాఖలు చేశారు. ఈ పిటిషన్ లో నగర, రాష్ట్ర కోర్టుల్లో బెయిల్ నిరాకరణ అంశాన్ని కూడా ప్రస్తావించారు. తనకు బెయిల్ పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని స్పష్టం చేశారు. గతంలో సుప్రీం ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఉందని తెలిపారు. తన పిటిషన్ పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని సుప్రీంను కోరారు. కాగా ఇటీవలే ఆరోపణలు ఎదుర్కొంటూ జైలులో ఉన్న ఆప్ పార్టీ నాయకుడు సిసోడియాకు సుప్రీం పలు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది.

## బంగ్లాలో భారత్ – ముక్తివాహిని చిహ్నం ధ్వంసం

**ఢాకా :** బంగ్లాదేశ్ లో భారత్–ముక్తివాహిని సైన్యం విజయ చిహ్నాన్ని నిరసనకారులు ధ్వంసం చేశారు. 1971లో బంగ్లాను పాకిస్థాన్ నుంచి విముక్తి చేసే పోరాటంలో భారత్ ఆర్మీ విజయం సాధించింది. ఈ సందర్భంగా అప్పటి ఆర్మీ కమాండింగ్ ఇన్ ఛీఫ్ జనరల్ జగ్జీత్ సింగ్ అరోరా ముందు లొంగిపోయిన పాకిస్తాన్ లెఫ్టినెంట్ జనరల్ ఎఏకే నియాజీ ఒప్పంద పత్రాలపై సంతకం చేశాడు. ఆ దృశ్యాన్ని బంగ్లాదేశ్ జాతీయ స్మారక చిహ్నంగా ఏర్పాటు చేశారు. ముజీబ్ నగర్ లో ఉన్న ఈ చిహ్నాన్ని నిరసనకారులు కూల్చివేశారు. చిహ్నం కూల్చడంపై తాత్కాలిక యూనస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం విశేషం.

# జర్నలిస్టుల ఆత్మహత్యలు ఆందోళనకరం

- జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాలి
- జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవు
- వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సభ్యులు తాడూరు కరుణాకర్

**తెలంగాణ ప్రభ, (కరీంనగర్) :** నాలుగు రోజుల వ్యవధిలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఇద్దరు జర్నలిస్టుల ఆత్మహత్యలు, జర్నలిజంపై ఆధార పడి బతుకుతున్న విలేకరుల జీవితాల్లోని దుర్భర పరిస్థితులకు అద్దం పడుతున్నాయని బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (తెలంగాణ) జాతీయ కార్యవర్గ సభ్యుడు తాడూరు కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం గోదావరిఖని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాయిని మధునయ్య, శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో మరో యువ పాత్రికేయుడు యోగిరెడ్డి ఆత్మహత్యలు తమను కలచి వేశాయని చెప్పారు. యాజమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా, సమాజ హితమే లక్ష్యంగా అనేకమంది జర్నలిజం వృత్తిపట్ల ఆకర్షితులై, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలోనూ 200 మందికి పైగా జర్నలిస్టులు ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా, జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి, దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ






తాడూరు కరుణాకర్

బ్యూరోక్రాట్ల చేతుల్లో, మీడియా అకాడమీ ఒక సంఘానికి నేతృత్వం వహిస్తున్న నేత కనుసన్నల్లో నడుస్తుండడం వల్ల, యావత్ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి ఈ వ్యవస్థల పట్ల సంపూర్ణ విశ్వాసం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతున్న అన్ని సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ తెలంగాణ జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలని, ఇందుకుగాను అని సంఘాల నేతలతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య భీమా పథకం రూపొందించాలని, రాష్ట్రంలో పత్రిక యాజమాన్యాలకు జారీ చేస్తున్న ప్రకటనలు నుండి ప్రభుత్వం కొంత మొత్తాన్ని రికవరీ చేసి దానిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించాలని కరుణాకర్ డిమాండ్ చేశారు.

# పూణేలో మాడిశెట్టికి ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కరీంనగర్) :** నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ (ఎన్ఓఐడబ్ల్యు) సెంట్రల్ కమిటీ సమావేశం సోమవారం మహారాష్ట్రలోని పూణేలో జరిగింది. ఈ సమావేశంలో భారతీయ జీవిత బీమా సంస్థ ఉద్యోగి మాడిశెట్టి గోపాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ నెలలో పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్ ఓ ఐ డబ్ల్యూ ప్రతినిధులు ఆయనను సన్మానించి, యూనియన్ కు, జీవిత బీమా సంస్థకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా నుండి ఏడుగురు ప్రతినిధులు హాజరు కాగా, దేశంలోనివివిధ ప్రాంతాల నుంచి140 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.ఎన్ ఓ ఐ డబ్ల్యు సాధించిన విజయాలు, ఉద్యోగుల సమస్యల గురించి వివిధ తీర్మానాలను ఆమోదించారు. యూనియన్ అఖిలభారత అధ్యక్షుడు ఎం. ఏ బాపట్, ప్రధాన కార్యదర్శి అతుల్ దేశ్ పాండే, వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యనేశ్ పరాంజపే ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరి కుమార్ అతిథులుగా హాజరై వివిధ అంశాలపైన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు కే రఘువీర్ రెడ్డి, ట్రెజరర్ రవీంద్ర చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ, పోచయ్య, రాజ మల్లయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

